# <u>నగర పాలక సంస్థ, గుంటూరు</u>

## <u>పత్రికా ప్రకటన</u>

తేది: 8-04-2025

భవన నిర్మాణ దరఖాస్తులను పరిశీలించి నిర్దేశిత సమయంలోపు అనుమతులు మంజూరు చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐ.ఎ.యస్ గారు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరం నందు పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులు మరియు సిబ్బందితో కమిషనర్ గారు సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ, పట్టణ ప్రణాళిక కార్యదర్శుల వద్దకు వచ్చే భవన నిర్మాణ దరఖాస్తులను రెండు రోజులల్లో పరిశీలించి, తదుపరి అనుమతుల కోసం పట్టణ ప్రణాళిక అధికారుల వద్దకు పంపాలని ఆదేశించారు. కార్యదర్శులు తమ సచివాలయ పరిధిలో అనధికార నిర్మాణాలు, అనధికార లేఅవుట్లు మరియు అనధికార డిస్ప్లే బోర్డుల పై దృష్టి సారించి, ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాటి వివరాలు సేకరించాలన్నారు. అనధికార నిర్మాణాలను గుర్తిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి నోటీసులు అందజేసి వాటిని తొలగించాలన్నారు. అక్రమ లేఅవుట్ల విషయంలో ఎ.సి.పి ద్వారా నోటీసులు అందజేసి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనధికార డిస్ప్లే బోర్డులను గుర్తిస్తే, బోర్డు ఏర్పాటు చేసిన ఏజెన్సీ వారి చేత తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయాల పరిధిలో నగర పాలక సంస్థ నుండి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం మాత్రమె నిర్మాణాలు జరిగేలా చూడాలని, ఎక్కడా నిర్మాణాలలో డీవియేషన్ లేకుండా చూడాలని ఆదేశించారు. తమ రోజు వారీ పర్యటనలో అనధికార నిర్మాణాలు, డిస్ప్లే బోర్డులు, లేఅవుట్లను గుర్తిస్తే చర్యలు తీసుకొనుట జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ఈ నెల 14 లోపు నగరంలో ఉన్న అనధికార డిస్ప్లే బోర్డులను గుర్తించి నివేదికలను అధికారులకు అందజేయాలని ఆదేశించారు. అలాగే అనుమతి తీసుకొని డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేసిన వారు కొంతమంది బకాయిలు ఉన్నారని, సదరు బకాయిలను త్వరగా వసూలు చేయాలని ఆదేశించారు. వచ్చే నెల నుండి రాష్ట్ర ప్రభుత్వం అనధికార కట్టడాలు, లేఅవుట్లు, డిస్ప్లే బోర్డుల వివరాలను నమోదు చేయుటకు ప్రత్యేకంగా యాప్ ను తీసుకువస్తున్నారని, ఇక నుంచి సదరు యాప్ లో అనధికార నిర్మాణాలు, డిస్ప్లే బోర్డుల వివరాలను నమోదు చేయాలన్నారు. అంతేకాక నగరంలో ఉన్న నగర పాలక సంస్థ ఆస్తులు మరియు నిర్మాణాల వివరాలను సర్వే నంబర్ తో సహా సేకరించి వివరాలను అధికారులకు అందజేయాలన్నారు. రోడ్డు మార్జిన్లు మరియు సైడు కాలువలు ఆక్రమణలు గురికాకుండా కార్యదర్శులు, అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ఆదేశించారు.

సమావేశంలో సిటీ ప్లానర్ రాంబాబు, డి.సి.పి సూరజ్ కుమార్, ఏ.సి.పి లు వెంకటేశ్వర రావు, రెహమాన్, టి.పి.యస్ లు, టి.పి.బి.ఓలు, సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.